సింగరేణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 26: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్%డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్%డ%పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్%డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఎగరవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఈ%డ%ఎం) %డ% ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్ సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు.

ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్%డ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఆయన మాట్లాడుతూ ప్రియమైన సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రజలు సంస్థ ప్రగతికి ప్రతి నిత్యం తమ వార్తల ద్వారా తగిన గుర్తింపును, ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ కార్యక్రమములో పాల్గొంటున్న వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ

విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరికీ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి సంస్థ తరఫున నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు ఎంతో పవిత్రమైనది. మన దేశానికి స్వాతంత్యం సిద్ధించిన తర్వాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి మనందరికీ మార్గనిర్దేశంగా ఉండేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం అమలు లోకి వచ్చిన చారిత్రాత్మక దినోత్సవం. భిన్న మతాలు, జాతులు, ప్రాంతాలు, విభిన్న సంస్కృతీ సాంప్రదాయాలకు మన దేశం నిలయంగా ఉంది. ఇలాంటి దేశం మనుగడ ఎలా సాగుతుందని. ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో మహనీయులైన భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో మేధావులైన రాజ్యాంగ పరిషత్ సభ్యులంతా కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించి మన భవిష్యత్ కు పటిష్టమైన పునాదిని వేశారు.

మారుతున్న పరిస్థితుల మేరకు కంపెనీ విస్తరణను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే మంచిర్యాల జిల్లా జైపూర్ లో 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే కంపెనీ ఖాళీ స్థలాలలో, ఓవర్ బర్డెన్ డంపులపై 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి రాష్ట్ర అభివృద్ధితోపాటు కంపెనీ సుస్థిర భవిష్యత్ కోసం ముందుకు సాగుతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా సంప్రదాయేతర ఇంధన వనరులకు పెరుగుతున్న మద్దతు లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ ఆవశ్యకత పెరుగుతున్న నేపథ్యంలో మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను బహుముఖంగా విస్తరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని తెలపడానికి సంతోషిస్తున్నాం. సింగరేణి ద్వారా ఇతర దేశాల్లో క్రిటికల్ మినరల్స్ అన్వేషణ మైనింగ్ కు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్ రంగంలో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి, అన్వేషణ విషయంలో సహకారం కోసం దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలతో కీలకమైన అవగాహన ఒప్పందాన్ని చేసుకుంటున్నాం.

జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద వడ్డేరుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 26: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ,కమిషనర్ చేతుల మీదుగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్స్,ఓజ్జల బుచ్చిరెడ్డి,మన్నె ఖాన్,యామ రాజయ్య,జక్కని సుజాత,చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్,షాకీర్,మున్సిపల్ స్టాఫ్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమర్థవంతంగా కృషి

కొత్తగూడెం ప్రగతి మైదానంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 26: నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జనవరి 26: (జడ్చర్ల)నవాబ్ పేట్ మండలంలోని దేపల్లె గ్రామంలో ప్రజాపాలన పథకాల మంజూరు పత్రాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-గ్రామసభలో భాగంగా నవాబ్ పేట్ మండలంలోని దేపల్లె గ్రామంలో ప్రజాపాలన పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రజాపాలన సంక్షేమ పథకాలు అందించే దిశగా మా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రజాపాలన పథకాల ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు సంబంధించిన పత్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా పగడ్బందీగా అధికారులు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ఒక్క పేదవానికి కూడా అందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ మా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.మండల ప్రత్యేక అధికారి శంకరా చారి తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ వెంకటేష్ గౌడ్ వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ వాసు యాదవ్ ఏపీఓ జ్యోతి జగన్ మోహన్ రెడ్డి రఘువీరా శర్మ నీలకంఠం రాజశేఖర్ బంక ఆంజనేయులు కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య చిర్ప సత్యం దేవని ఆనంద్ అంబదాస్ నాయక్ రాము గిర్దావార్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదు : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల వీడ్కోలు సన్మాన సభ ఆదివారం రోజు మధ్యాహ్నం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు.సేవా దృక్పథం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని,మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మిమి వార్డుల్లో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధి సహకరించాలన్నారు.

గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సాంస్కృతక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అధికారులు పాల్గొన్నారు.

పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉంటాను..

శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి

చేవెళ్ల...జనవరి 26(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పాలకవర్గ వీడుకోలు సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ పదవులతో సంబంధం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించి మెమోటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు సంతోష్ రాథోడ్, బి సంధ్యారాణి అశోక్ కుమార్, పార్సి రాధా బాలకృష్ణ, గోపాల్, లక్ష్మమ్మ రాంరెడ్డి, సిహెచ్ అశోక్, రాములు, చంద్రమౌళి, బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, గండేటి శ్రీనాథ్ గౌడ్, వై వాణి ప్రకాష్ గుప్తా, నూర్జహాబేగం, శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

యాదాద్రి కొండపైన గణతంత్ర దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట దేవస్థానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ఈవో భాస్కరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి గౌరవ వందనం స్వీకరించారు ఆనందంగా జాతీయ జెండాను స్వీకరించారు. ఇంకా స్టాఫ్ అందరికీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో మనం ఇంకా ఆదాయం పెంచాలి శానిటైజర్ వాళ్లకి సన్మానం చేశారు ఇంకా భక్తులకు ఇబ్బంది కాకుండా అన్నదానం రోజుకి 2000 మందికి పెట్టేలా ఉండాలి అన్నాడు. డార్మెంటరీ హాల్ భక్తులకు ఇబ్బంది కాకుండా ఎంతమంది వచ్చినా సరిపోయేలాగా ఉండాలి అని చెప్పారు. దేవస్థానం సిబ్బందికి పోలీస్ సిబ్బందికి సెక్యూరిటీ సిబ్బందికి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని చెప్పాడు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత

ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే/ జనవరి ,26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు.

ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 26 : (జడ్చర్ల)రాజాపూర్ మండల్ చొక్కంపేట్ గ్రామంలో రాజాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరిగె యాదయ్య మాదిగ.ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సెక్రెటరీ జైపాల్. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి. ఉపాధ్యాయులు. శిల్ప . అంగన్వాడి టీచర్ రుక్మమ్మ. గ్రామ పెద్దలు. మాజీ సర్పంచ్ కృష్ణయ్య. ఎండి అజీముద్దీన్. మాజీ వార్డు సభ్యులు. ఉప సర్పంచ్ నీలమ్మ. మంచాల నర్సింలు. బోయ రాజు. కుమ్మరి బాలమ్మ. పిల్ల స్టంట్ యాదయ్య . గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే సంబరాలు

ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 26: జగిత్యాల్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయం ప్రభాత బేరి గ్రామంలో నినాదాలుతో ప్రారంభం అయింది, జండా వందనం తరువాత పిల్లల ఉపన్యాసం లు,భారత రాజ్యాంగం గురించి,రిపబ్లిక్ డే ప్రాముఖ్యత గురించి మరియు సాంస్కృతిక కార్యక్రమం లు నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల లకు బహుమతి లు,దాతలుగా వ్యవహరించిన వారికీ సన్మానం చేసారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,తనుగుల రమేష్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపల్లి లక్ష్మి,తాజా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్,తాజా మాజీ ఎం. పి టీ. సి,దేశెట్టి శాంత -జీవన్,డబ్బా వి.డి సి చైర్మన్ లు దేవన్న క్యాతం రాజ్ కుమార్ గార్లు తాజా మాజీ ఉప సర్పంచ్ దేవ రెడ్డి,అరుణ్,డబ్బ గ్రామ సెక్రటరీ రాంపెల్లి రవళి,ఉపాధ్యాయులు,మండలోజు అశోక్,అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్,ఆడెపు నరేష్,అల్లాడి హరిప్రసాద్,బొల్లుశంకర్,వేముల నర్సయ్య,అంగన్వాడీ టీచర్ గంగమణి,గ్రామ పెద్దలు,యువకులు,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు